
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ ఆదివారం 31 ఆగస్టు 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 32
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


- ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ
- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

# అసెంబ్లీ సమావేశాల్లో వాడీవేడి

కాళేశ్వరం బ్యారేజీలపై విచారణ చేపట్టి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేసిన సిఫార్సుల విషయంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణ ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీలో నివేదికను ప్రవేశపెట్టి చర్చించాలని నిర్ణయించినా, చర్చ అనంతరం తదుపరి చర్యల గురించి ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది. మేడిగడ్డ బ్యారేజీతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపైనా విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 31న ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లతోపాటు ఐఏఎస్ అధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలను తప్పు పట్టారు.

ఈ నివేదికపై మంత్రివర్గం చర్చించి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకొంటామని ప్రకటించింది. మరోవైపు ఈ నివేదికను తప్పుపడుతూ మాజీ మంత్రి హరీశ్‌రావు అంశాలవారీగా ప్రజంటేషన్ ఇచ్చారు. నివేదికను రద్దు చేయాలని కేసీఆర్, హరీశ్‌రావులు హైకోర్టుకు వెళ్లగా, దానికి కోర్టు నిరాకరించింది.


2లో..


2లో..

# గోదావరికి పోటెత్తిన వరద

నీట మునిగిన బాసర వీధులు
గోదావరికి పోటెత్తిన వరద
నీట మునిగిన బాసర వీధులు


2లో..

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన

- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కెటిఆర్, హరీష్ తదితరులను


2లో..

ఏ రాష్ట్రాల్లోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు.


2లో..

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి
సురవరం సంస్మరణ సభలో సిఎం రేంవత్ రెడ్డి

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.

# కలిసి నడుద్దాం.. బలపడదాం!



భారత్ జపాన్ సంబంధాల్లో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం
కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం పదేళ్ల రోడ్‌మ్యాప్ సిద్ధం
'జపాన్ టెక్నాలజీ, ఇండియన్ టాలెంట్ విన్నింగ్ కాంబినేషన్'
చంద్రయాన్ 5 మిషన్‌లో జపాన్ భాగస్వామ్యం
ప్రధాని మోదీ స్పష్టీకరణ

**టోక్యో:** భారత్‌జపాన్ మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంలో నూతన, సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ సహా వివిధ కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం పదేళ్ల రోడ్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జపాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ శుక్రవారం ఉదయం జపాన్‌కు చేరుకున్నారు. రాజధాని టోక్యోలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అదృష్టానికి, శుభానికి సంకేతంగా భావించే జపాన్ సంప్రదాయ దారూమా బొమ్మను బౌద్ధ మత గురువులు బహూకరించారు. అనంతరం జపాన్ ప్రధానమంత్రి షిగెరు ఇషిబాతో మోదీ సమావేశమయ్యారు. భారత్ జపాన్ సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. సెమీకండక్టర్ల నుంచి అరుదైన ఖనిజాల సరఫరా దాకా.. కీలక రంగాల్లో సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నారు. మానవ వనరుల అభివృద్ధి, సాంస్కృతిక సంబంధాలపైనా చర్చ జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం ఖరారు..

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కోదండరాం, అజరొద్దిన్.



**తెలంగాణ:** కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో అమలు అవుతున్న సీలింగ్ రిజర్వేషన్ కోటాను ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఖరారు చేసింది. అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌ను ఎంపిక చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణరావు, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రథమంగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చ జరిగింది. కేబినెట్ ఆమోదంతో సెప్టెంబర్ నెలలోనే ఎన్నికలు జరపాలని తేల్చి.. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారిక లేఖ పంపాలని నిర్ణయించారు. తదుపరి అంశంగా పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285లో మార్పులు చేర్పులు చేయాలని కేబినెట్ తేల్చింది. భౌగోళిక పరిస్థితులు, సామాజిక ఆర్థిక వెనుకబాటు, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, రిజర్వేషన్ పరిమితిని 50 శాతం సీలింగ్ వద్ద నిలిపే అవసరం లేదని అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడితే.. సంబంధిత ప్రాంతాల్లో ఆ పరిమితిని అధిగమించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలకు అధిక ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక జీవో తీసుకురావాలని కూడా కేబినెట్ ఆమోదించింది. కొత్త జీవో ప్రకారం విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థలలోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

కల్పించబడతాయి. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే.. సామాజిక న్యాయం బలోపేతం కావడమే కాకుండా వెనుకబడిన వర్గాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కింద కోదండరాం, అజహరుద్దీన్‌లను ఎంపిక చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. గతంలో సిఫార్సు చేసిన ఆమెర్ అలీఖాన్ స్థానంలో అజహర్‌కు అవకాశం ఇస్తున్నాం.

వేగుచుక్క

# గోదావరికి పోటెత్తిన వరద

నీట మునిగిన బాసర వీధులు




ఆదిలాబాద్:నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

హైదరాబాద్: రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా సప్లైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం




హైదరాబాద్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దించింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన



హైదరాబాద్:రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు- వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు- పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం - రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !



ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవించాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.

రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి.

వేగుచుక్క

# కామారెడ్డిలో ఊహించని వర్షపాతం.

**30 మీటర్లు ఉన్న వాగు ప్రవాహం 300 మీటర్లు పారింది.**
**అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాను.**
**క్షేత్రస్థాయిలో తిరగలేదు అనే ఆరోపణలు అవాస్తవం.**
**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఆగస్టు 30:**

పట్టణంలో 15 సెం.మీ వర్షం పడుతుందని, ఫలితంగా వరదలు వస్తాయని ఎవరు ఊహించలేదనీ, ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరం అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పండగ రోజు ప్రజలంతా ఇళ్ళల్లోనే ఉండటంతో ప్రాణనష్టం జరగలేదనీ, 30 మీటర్లు ఉన్న వాగు ప్రవాహం 300 మీటర్లు పారిందనీ అన్నారు. ఒక చెరువు కెపాసిటీ నాలుగు చెరువులను నింపేంత ఓవర్ ఫ్లో అయిందనీ, వరదల సమయంలో ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నానని అన్నారు. పట్టణంలో కలెక్టరేట్ తప్ప అన్ని ప్రాంతాల్లో ఇళ్ళల్లోకి నీళ్లు వచ్చాయనీ, జిఆర్ కాలనిలో మొదటి ఫ్లోర్ నిండిపోయింది. హౌజింగ్ బోర్డులో 8 ఫీట్లు, కౌండిన్య కాలనిలో 4 ఫీట్ల ఎత్తులో నీళ్లు పారాయనీ అన్నారు.
అధికారులు పని చేయలేదు. క్షేత్రస్థాయిలో తిరగలేదు అనే ఆరోపణలు అవాస్తవం అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మాట్లాడారు. కుండపోతగా వర్షం కురిసిన రోజు ఉదయం 10 గంటల నుంచి అధికార యంత్రాంగం మొత్తం వరద ప్రాంతాల్లోనే ఉందనీ, ఇరిగేషన్ అధికారులు చెరువుల వద్ద, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు రోడ్లపై, మున్సిపల్ అధికారులు పారిశుధ్య కార్యాక్రమాల్లో పాల్గొన్నారనీ, కలెక్టర్, ఎస్పీ, ఎఎస్పీ కూడా వరదల్లో తిరిగారనీ అన్నారు.
కామారెడ్డి నియోజకవర్గంలో తీవ్రంగా నష్టం వాటిల్లిందనీ, ఆర్ అండ్ బి 14 పనులకు టెంపర్వరీగా 1.79 కోట్లు, శాశ్వత పనులకు 12 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 1.00 కోటి టెంపర్వరీ, 5 కోట్లు, శాశ్వత పనులకు, ఇరిగేషన్ శాఖకు 1.00 కోటి టెంపర్వరీ, 5 కోట్లు శాశ్వత పనులకు, కామారెడ్డి మున్సిపాలిటీకి 30 కోట్లు నిదులు అవసరం అని, నియోజకవర్గంలో 13662 ఎకరాలలో 8771 మంది రైతులకు వరిపంట, 26676 ఎకరాల్లో 1892 మంది రైతులకు మొక్కజొన్న పంట, 577 ఎకరాల్లో 441 మంది రైతులకు పత్తి పంట, 126 ఎకరాల్లో 106 మంది రైతులకు సోయా పంట, 23 ఎకరాల్లో 28 మంది రైతులకు చెరకు పంట, 17 ఎకరాల్లో 16 మంది రైతులకు మినుము, 13 ఎకరాల్లో 9 మంది రైతులకు పెసరు పంట నష్టపోయారనీ అన్నారు. నియజకవర్గం మొత్తంలో 17104 ఎకరాల్లో 11843 మంది రైతులు పంట నష్ట పోయారనీ, విద్యుత్ శాఖకు 33/11 కెవి 15 స్తంభాలు,11 కెవి 157 స్తంభాలు, ఎల్.టి లైన్స్ 149 స్తంభాలు, 62 గ్రాండ్ ఫార్మర్లు నష్టం జరిగింది. వీటికి సుమారుగా 62 లక్షలు అవసరం అని అన్నారు. జిఆర్



కాలనీ వద్ద 8 ఫీట్ల ఎత్తున్న డివైడర్ పై నుంచి వరద ప్రవాహం ఉందనీ అన్నారు. వాగు ప్రవాహంతోనే డివైడర్లు, లైటింగ్ కూలి పోయాయి అనుకుంటున్నారు కానీ అవి నేనే అధికారులతో మాట్లాడి కూల్చేయించాను అని అన్నారు. డివైడర్లు కూల్చేయడం వల్ల రైల్వే ట్రాక్ దెబ్బతిందనీ, ఆ విషయం తెలిసి కూడా నేనే కూల్చేయించాను. ప్రజల ప్రాణాల కంటే ఏది ముఖ్యం కాదనుకున్ననని, ఆ సమయంలో ఒక మహిళ అయి ఉండి ఎఎస్పీ చైతన్య రెడ్డి జేసీబీ పైకి ఎక్కి వరద వద్దకు వెళ్ళిందనీ ప్రశంసించారు. పని చేసిన వ్యక్తుల పట్ల దుర్భర్షాలడటం సరికాదనీ అన్నారు. ఎన్డిఆర్ఎఫ్ బృందం వాహనం జిఆర్ కాలనీ వద్ద బోల్తా పడిందనీ, రాత్రి 11 గంటల వరకు వాటర్ ఫ్లో తగ్గి ఫస్ట్ ఫ్లోర్ లో చిక్కుకున్న వాళ్ళు బయటకు వచ్చారనీ, దాంతో చిన్నమల్లారెడ్డి చెరువులో చిక్కుకున్న ముగ్గురు, పాల్వంచ వాగులో చిక్కుకున్న ఇద్దరిని కాపాడాలని ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పంపించామనీ అన్నారు.ఇంట్లో కూర్చుని టీవీలు చూస్తూ సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరి కాదన్నారు. నేను ఇంట్లో కూర్చోలేదు. నియోజకవర్గం మొత్తం తిరిగినా.. అధికారులతో మాట్లాడుతూనే ఉన్నా.. తిరిగి మళ్ళీ జిఆర్ కాలనీకి వచ్చిన, ఇంతటి విపత్కర పరిస్థితుల్లో బ్రెను తీసుకురావడానికి వెళ్లిన పెద్దాయన బిబిపేటలో మరణించాడు తప్ప ఎక్కడా వరదల వల్ల ప్రాణనష్టం జరగలేదనీ అన్నారు. నన్ను తిట్టినా పర్వాలేదు ప్రజలకు ఆ హక్కు ఉంది. అధికారులు పని చేయలేదు అని చెప్పడం సరికాదు అని అన్నారు.
వాటర్ ట్యాంక్ పై ఎక్కిన వ్యక్తులు మాకు భోజనం తీసుకురాలేదు అంటున్నారు. భోజనం తెచ్చే పరిస్థితి ఉంటే ట్యాంక్ పై ఎందుకు ఉన్నట్టు ఆలోచించాలి కదా అని అన్నారు. పట్టణంలో పలు స్వచ్ఛంద సంస్థలు దాదాపు నాలుగు వేల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారనీ , ఈ విపత్కర పరిస్థితులకు నాలాలు కబ్జాలు, నిర్లక్ష్యంగా నిర్మాణాలు చేసుకోవడమే కారణమనీ అన్నారు. ఈ తప్పులు ఎవరు చేశారు.. దీనికి ప్రజలు కారణం కాదా అని ప్రశ్నించారు. రెండు నెలల కిందట వాగు మొత్తం బుష్ కటింగ్ చేసామని, విద్యానగర్, సాయిబాబా ఆలయం వద్ద పనులు చేస్తున్నామని అన్నారు. పనులు పూర్తయ్యే సమయానికి ఈ పరిస్థితి వచ్చిందనీ అన్నారు. జాతీయ రహదారి పనులు రెండుమూడు రోజుల్లో పూర్తవుతాయనీ అన్నారు. జిఆర్ కాలనీ, కల్కినగర్, హౌజింగ్ బోర్డు మొత్తం కబ్జాకు గురయ్యాయనీ, రెండు నెలల్లో మొత్తం సర్వే చేయించి ఎంతటి వారి ఇండ్లు ఉన్నా అక్రమాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో మూడు రోజులుగా తిండి తిప్పలు మానుకుని ప్రజలకు సేవలందించిన అధికారులకు కృతజ్ఞతలు చెప్తున్నానని అన్నారు.





వేగుచుక్క న్యూస్ హైదరాబాద్: జేఎన్టీయూ లో గోల్డెన్ జూబ్లీ భవన్ వద్ద విద్యార్థులు ఏర్పాటు చేసిన గణనాథునికి కాలేజీ ప్రిన్సిపాల్ జివి నరసింహ రెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరదలతో నష్టపోయిన ప్రజల్ని ఆదుకోవాలి.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్ రూరల్/కామారెడ్డి, ఆగస్టు 30:**

**వరదలతో నష్టపోయిన ప్రజల్ని ఆదుకోవాలి.**
**నిత్యావసర సామాగ్రి, ఆహార పదార్థాలను వెంటనే అందించాలి.**
**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ డిమాండ్.**

అతివృష్టితో కురిసిన వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి పేద కుటుంబాన్ని యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఆదుకోవాలని, నిత్యావసర సామాగ్రి, ఆహార పదార్తలను వెంటనే అందించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వర్ధల్లో ముంపుకు గురైనా గ్రామాలు, పంట పొలాలను శనివారం మాస్ లైన్ పార్టీ ప్రతినిధులు సిరికొండ మండలం లోని గడ్కోల్, ధర్పల్లి మండలంలోని వాడి గ్రామాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ మాట్లాడుతూ, భారీవరదల వల్ల సిరికొండ మండలంలోని కప్పలవాగు పరివాహక గ్రామాలు, పంట పొలాలు నీట మునిగి ప్రజలను ఆర్థికంగా ఇండ్లు, ఎలక్ట్రికల్ వస్తులను కూడా కోల్పోయేలా చేసి కట్టు బట్టలతో నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆలోచించి అన్ని గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువుల తో పాటు ఆర్థిక సాయం అందించాలన్నారు. వానలు వరదల వల్ల ప్రజలు ఇల్లు కూలిపోయి, పొలాలకు సంబంధించిన యూరియా బ్యాగులు నిలువ ఉంచుకున్నవి కోల్పోయరని అన్నారు. ఇండ్లు కోల్పోయినవారికి రూ" 1లక్ష, పంటకోల్పోయిన రైతంగానికి ఎకరానికి 50వేలు, ఇండ్లు నీటమునిగిన వారికి 50వేలు, యూరియా బస్తాలు, బియ్యం సంచులు కోల్పోయిన వారికీ 50వేలు, తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించి అందజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, జిల్లా నాయకులు బి. దేవారం, ఎస్. సురేష్, ఆర్. రమేష్, డివిజన్ నాయకులు జి. సాయిరెడ్డి, మండల నాయకులు ఎం. లింబాద్రి, బి. కిశోర్, ఇ. రమేష్, కే. రాంజీ, ఎస్. కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

**కామారెడ్డి పట్టణంలో ముంపు ప్రాంతాల్లో పర్యటన.**

కామారెడ్డి పట్టణంలో ముంపు ప్రాంతాల్లో శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ తదితరులు పర్యటించారు. బాధితులను పరామర్శించి, వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని, నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టియులో "ఇంజనీరింగ్" స్పాట్ అడ్మిషన్స్ గడువు పొడగింపు.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఆగస్టు 30:**

తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ మరియు అడ్మిషన్స్ కన్వీనర్ టీజీఇఏపీసిఇటి -2025 ఉత్తర్వుల ప్రకారం భారీ వర్షాల కారణంగా తెలంగాణ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబరు ఒకటి మరియు రెండవ తేదీల్లో అర్హులైన అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్స్ కొనసాగించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు స్పాట్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో 6 గురు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) లో 4 గురు అడ్మిషన్ పొందారు.తెలంగాణ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో నేటికీ నమోదైన మొత్తం అడ్మిషన్లు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో 57 కంప్యూటర్ సైన్స్ ( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ )లో 12 మంది విద్యార్థులు అడ్మిషన్స్ పొందారని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి పేర్కొన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్సైట్ లో చూడగలరు. .

# ఆపత్కాలంలో అండగా ఎంపీ అర్వింద్.

**అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర కిట్ల పంపిణీ.**
**ధన్యవాదాలు తెలిపిన ప్రజలు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. అయితే, నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు.వర్షాలు, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు. ఇలాంటి కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురి కి ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.





# ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు భేష్.



**ప్రశంసించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 30**

: ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో వరద ప్రభావానికి లోనైన ప్రాంతాలలో ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు కనబరచిన తెగువ, కృషి కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అన్నారు. వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు సాహసోపేతమైన కృషిని కనబర్చాయని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలతో రక్షణ చర్యలు చేపట్టాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్ల సహాయంతో పాటు ట్రాక్టర్లు, జేసీబీల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు ఎంతో గొప్పగా సేవలు అందించాయని అన్నారు.

ఎగువ ప్రాంతాల నుండి వరద పోటెత్తడంతో నిజామాబాద్ జిల్లాలోని మంజీరా పరీవాహక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని గుర్తు చేశారు. ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు తెగిపోయి వరద నీరు గ్రామాలలోకి వచ్చి చేరుతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై విపత్తు ప్రతిస్పందన దళాల సేవలను వినియోగించుకుందని కలెక్టర్ తెలిపారు. సమాచారం అందించిన వెంటనే విపత్తు ప్రతిస్పందన దళాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని తక్షణ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని అన్నారు. బోధన్ మండలం హంగర్గ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న సుమారు 480 మందిని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు రెస్క్యూ చేశాయని అన్నారు. అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో వరదలలో చిక్కుకున్న 8 మందిని విపత్తు సహాయక బృందాలు ప్రాణాలకు తెగించి కాపాడారని, ఆశ్రమంలోని మూగ జీవాలకు కూడా అవసరమైన మేత, నీటి వసతిని సమకూర్చారని కలెక్టర్ వివరించారు. సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ గ్రామాలలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 120 మందిని బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్, 7వ పోలీస్ బెటాలియన్ బృందాలు రక్షించాయని తెలిపారు. సుమారు 12 అడుగుల ఎత్తుతో కొనసాగిన వరద ప్రవాహ ఉద్ధృతిని దాటుకుని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారని అన్నారు. ముత్యాల చెరువు తెగడంతో దర్పల్లి మండలం వాడి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టగా, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందం హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు కొనసాగించిందని తెలిపారు. ఇదే రీతిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు సాహసోపేతమైన కృషిని కొనసాగించాయని కలెక్టర్ అభినందించారు.

# రూ.2 కోట్లు సెట్ వృథా..



దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి , సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషనలో తెరకెక్కుతోన్న SSMB29 చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. 'ఆర్ఆర్ఆర్'తోనే ఆస్కార్ కొట్టిన జక్కన్న ఈ చిత్రాన్ని అంతకుమించి అనేట్లుగా తీర్చిదిద్దుతున్నాడు. అడవుల నేపథ్యంలో ఫారెస్ట్ యాక్షన్ అడ్వంచర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ సౌతాఫ్రికాలోని అడవుల్లో కొనసాగుతోంది. మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రాలతో పాటు కీలక పాత్రధారులపై కీలక సన్నివేశాలును చిత్రీకరిస్తున్నారు. సినిమా మొత్తానికి ఇదే భారీ షెడ్యూల్ అని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తికాగానే యూనిట్ మొత్తం హైదరాబాద్ చేరుకోనుంది.

ఈ సినిమాకి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. దీంతో వచ్చే నెలలో రానున్న మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అందరికీ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇవ్వాలని రాజమౌళి అనుకుంటున్నాడట. ఈ నేపథ్యంలోనే 'గ్లోబ్ ట్రోటర్' హ్యాష్‌ట్యాగ్‌తో ఈ సినిమాకి సంబంధించి ఓ ఫొటో విడుదల చేసి, నవంబర్‌లో ఫ్రీలుక్‌ని విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం కోసం రాజమౌళి సెట్స్ కోసమే భారీ మొత్తాన్ని వెచ్చిస్తున్నాడు. హైదరాబాద్‌లో భారీ ఖర్చులో కాశీ సెట్‌ని సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఇటీవల ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

హీరో మహేశ్‌బాబు కారణంగా SSMB29 మేకర్స్‌కి రూ.2 కోట్ల నష్టం వచ్చినట్లు ఇటీవల ఓ వార్త వెలుగులోకి వచ్చింది. సౌతాఫ్రికా షెడ్యూల్ కంటే ముందు రామోజీ ఫిల్మ్‌సిటీలోని చెరువు సమీపంలో ఓపెన్ ఏరియాలో భారీ సెట్ వేశారు. మహేశ్‌బాబు చాలా సున్నితంగా ఉండే పర్సన్ కావడంతో యూనిట్ చాలా జాగ్రత్తలు తీసుకుందట. సెట్ వర్క్ పూర్తయ్యాక దానిలో షూటింగ్‌కు మహేశ్‌బాబు ఒకరోజు వెళ్లారట. అక్కడ అరగంట ఉన్న తర్వాత ఇక్కడ నేను షూటింగ్ చేయలేను, నా వల్ల కాదంటూ ఆయన వెళ్లిపోయారట. ఆ సెట్‌లో చాలా వేడిగా అనిపించడం వల్లే మహేశ్ చిరాకు పడి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దాంతో మేకర్స్ ఏం చేయలేక అక్కడ షూటింగ్‌కి పేకప్ చెప్పేశారట. ఇలా మహేశ్‌బాబు కారణంగా నిర్మాతలకు రూ.2 కోట్ల వరకు నష్టం వచ్చినట్లు తెలుస్తోంది.

# రెహమాన్ డప్పు...



రామ్‌చరణ్ స్టెప్పు దేశం మొత్తం వినాయక చవితి పండుగ సంబరాల్లో మునిగిపోగా రామ్‌చరణ్ మాత్రం తన సినిమా సెట్లో స్టెప్పులు వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ కథానాయిక. శివరాజ్‌కుబమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం మైసూర్‌లో జరుగుతోంది. వెయ్యి మంది డ్యాన్సర్ల నేపథ్యంలో కథానాయకుడి పరిచయ గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. వినాయక చవితి రోజునే చిత్రీకరణ ప్రారంభించిన చిత్రబృందం సెట్ నుంచే ఓ ప్రత్యేకమైన వీడియోను విడుదల చేస్తూ అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేసింది. రెహమాన్ డప్పు... రామ్‌చరణ్ స్టెప్పు అదిరిపోతాయంటూ దర్శకుడు బుచ్చిబాబు సానా సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. ఈ చిత్రానికి ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాటకి జానీ నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఆర్.రత్నవేలు ఛాయాగ్రాహకుడు.

# నాగ్ ఆస్తులు అన్ని వేల కోట్లా...



సౌత్ హీరోల్లో ఆయనే కింగ్

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ఈరోజు (ఆగస్టు 29) 66వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. వయసులో పెరిగినా యంగ్ లుక్, ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆకట్టుకుంటూనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ.3,100 కోట్లు. జూబ్లీహిల్స్‌లోని విలాసవంతమైన ఇల్లు, అన్నపూర్ణ స్టూడియో, కన్వెన్షన్ సెంటర్లు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్కూల్ ఆయన సొంతం. బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి లగ్జరీ కార్లతో గ్యారేజ్ నిండిపోయింది. ఒక్కో సినిమాకు 20-30 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటారు. బిగ్ బాస్ షో ద్వారా కూడా భారీ ఆదాయం ఆర్జిస్తున్నారు.

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున నేడు (ఆగస్టు 29) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా 'విక్రమ్' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన నాగార్జున ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. ఫ్యామిలీ, లవ్, రొమాంటిక్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. అందుకే ఆయన్ని మన్మథుడు అని ముద్దుగా పిలుస్తుంటారు. 60 ఏళ్లు దాటినా తరగని అందంతో కుర్ర హీరోలకు పోటీఇస్తూ గ్రీకువీరుడిగా అమ్మాయిల మనసులు దోస్తూనే ఉంటాడు. ఈ మధ్యకాలంలో హీరోగా కాస్త వెనకబడిన నాగార్జున రూట్ మార్చి విభిన్న పాత్రలు చేస్తున్నారు. 'కుబేర'లో కీలక పాత్రలో నటించిన ఆయన రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన 'కూలీ' చిత్రంలో విలన్‌గానూ మెప్పించారు. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆస్తులకు సంబంధించిన ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ ఒకటి చక్కర్లు కొడుతోంది. అసలు నాగ్‌కి ఎన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులున్నాయో తెలుసుకుందామా..

ఉదయం నిద్ర లేవగానే మీకు బాడీ పెయిన్స్ ఎందుకు వస్తాయో తెలుసా? అసలు కారణాలేంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు

నాగార్జునకి తండ్రి నుంచి ఆస్తి బాగానే వచ్చింది. దీంతోపాటు సుమారు 40 ఏళ్లుగా ఆయన సినిమాల్లో నటిస్తూ బాగానే సంపాదించారు. అన్నపూర్ణ స్టుడియో నుంచి కూడా రెవిన్యూ బాగానే వస్తుంటుంది. తనకొచ్చే ఆదాయాన్ని వివిధ వ్యాపారాల్లో పెట్టుబడి పెడుతుంటారు. అలాగే అన్నపూర్ణ ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్కూల్, ఎన్ కన్వెన్షన్ సెంటర్స్, పలు రెస్టారెంట్స్‌ని నిర్వహిస్తూ ఏటా కోట్ల రూపాయల్లో ఆర్జిస్తున్నారు. ఏటా ఆయన ఆస్తులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా జరుగుతోన్న ప్రచారం ప్రకారం అక్కినేని నాగార్జున ఆస్తులు సుమారు రూ.3వేల కోట్లకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో భార్య అమల పేరు మీద కూడా భారీగా ఆస్తులున్నాయట.

ప్రస్తుతం నాగార్జున భారతదేశంలోని అత్యంత సంపన్న నటుల్లో ఒకరిగా ఉన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్‌లో రూ.50 కోట్ల విలువైన ఇల్లు, రూ.200 కోట్ల విలువైన సినీ స్టుడియోతో పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల భారీగా ఆస్తులున్నాయి. కార్ల విషయానికొస్తే.. బీఎమ్‌డబ్ల్యూ 7 సిరీస్ (రూ. 1.5 కోట్లు), ఆడి ఎ7 (రూ. 90.5 లక్షలు), బీఎమ్‌డబ్ల్యూ ఎమ్6 (రూ. 1.76) వంటి లగ్జరీ కార్లు ఆయన గ్యారేజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం ఇండియాలోనే రిచ్చెస్ట్ హీరోల్లో రూ.6వేల కోట్లతో షారుఖ్ ఖాన్ ఉండగా.. నాగార్జున మూడో స్థానంలో కొనసాగుతున్నారు. సినిమాలు, వ్యాపారాలతోనే కాకుండా బిగ్‌బాస్ హోస్టింగ్, వాణిజ్య ప్రకటన ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. స్పోర్ట్స్‌పై ఆసక్తి కలిసిన నాగార్జున ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్‌లో 'ముంబై మాస్టర్స్' టీమ్‌ను కొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చినా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న నాగార్జున ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ మన్మథుడిగానే ఉంటారనడంతో సందేహం లేదు.

# సాయిధన్సికతో విశాల్ నిశ్చితార్థం

కోలీవుడ్ హీరో విశాల్ తన బ్యాచిలర్ జీవితానికి ముగింపు పలికేందుకు సిద్ధమయ్యాడు. తన పుట్టినరోజు సందర్భంగా హీరోయిన్ సాయి ధన్సికతో ఆయన నిశ్చితార్థం చేసుకున్నాడు. ఇరుకుటుంబాల మధ్య సింపుల్‌గా ఈ వేడుక జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మ్హారాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు జంట చూడముచ్చటగా ఉందని అంటున్నారు. ఇరువురికి శుభాకాంక్షలు చెబుతున్నారు. సాయి ధన్సిక, విశాల్ మధ్య 12 ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉండటం గమనార్హం.

కోలీవుడ్ హీరో విశాల్ తన పుట్టిన రోజు నాటు అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. తన ప్రియురాలైన హీరోయిన్ సాయి ధన్సికతో శుక్రవారం ఆయన నిశ్చితార్థం చేసుకున్నారు. చెన్నైలో ఇరు కుటుంబసభ్యుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను విశాల్ సోషల్‌మీడియాలో షేర్ చేయగా తెగ వైరల్ అవుతున్నారు. ఈ జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. తమిళంలో స్టార్ హీరోగా ఎదిగిన విశాల్‌కి తెలుగులోనూ క్రేజ్ ఉంది.



ఆయన నటించే ప్రతి సినిమా తెలుగులోనూ డబ్ అవుతుంటాయి. 47 ఏళ్లొచ్చినా ఇన్నాళ్లు పెళ్లి ఊసెత్తని విశాల్... సాయిధన్సికతో తన రిలేషన్‌ని కొద్ది నెలల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. తన పుట్టినరోజైన ఆగస్టు 29న ఆమెను పెళ్లి చేసుకోనున్నట్లు విశాల్ ప్రకటించాడు. అయితే నడిగర్ సంఘం భవన నిర్మాణ పనులు కొలిక్కి రాకపోవడంతో తన వివాహాన్ని వాయిదా వేసుకున్నాడు. అయితే తన పుట్టినరోజున ధన్సికతో ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు.

తంజావూరుకు చెందిన సాయిధన్సిక 2006లో మెరీనా అనే స్క్రీన్ నేమ్‌తో 'మనతోడు మజైకాలం' అనే సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2009లో 'కెంప' మూవీతో కన్నడ ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనుషిక పేరుతో అక్కడి ప్రేక్షకులకు దగ్గరైంది. కాస్త పేరొచ్చిన తర్వాత అన్ని భాషల్లోనూ సాయి ధన్సిక అనే పేరుతోనే సినిమాలు చేస్తోంది. 'కబాలి' చిత్రంలో రజినీకాంత్ కూతురిగా నటించిన ధన్సికకు మంచి పేరొచ్చింది. అక్కడి నుంచి ఆమెకు అవకాశాలు పెరగడం మొదలయ్యాయి. 'షికారు' చిత్రంతో టాలీవుడ్‌లోకూ అడుగుపెట్టి 'అంతిమ తీర్పు', 'దక్షిణ' లాంటి స్ట్రెయిట్ తెలుగు సినిమాలు చేసింది.

# అందుకే టాలీవుడ్‌కి దూరమయ్యా



ఆనంద్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నటి కమలినీ ముఖర్జీ, 'గోదావరి', 'గమ్యం' వంటి సినిమాలతో కూడా విశేషంగా ఆకట్టుకున్నారు. అయితే, గత దశాబ్దంగా టాలీవుడ్‌కి దూరంగా ఉన్న ఆమె ఈ గ్యాప్‌కి గల కారణాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాను చేసిన ఒక సినిమాలోని పాత్ర, తాను ఊహించిన విధంగా తెరపై రాలేదని, ఆ పాత్ర తనకు అసంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఆ కారణంగా తెలుగు సినిమాల నుండి దూరమయ్యానని చెప్పారు. తెలుగులో ' ఆనంద్ ' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన బెంగాలీ బ్యూటీ తొలి మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిలిపితనం, అమాయకత్వం, పట్టరాని కోపం ఇలా ఎన్నో వైవిధ్యతలు కలిగిన రూప పాత్రలో ఆమె చూపించిన అభినయం భలేగా ఆకట్టుకుంది. శేఖర్ కమ్ముల ఆమెని చూపించిన విధానానికి అందరూ ఫిదా అయిపోయారు. అభినయంతో కాదు వర్షం సాంగ్‌లో తన అందచందాలతోనూ కమలినీ ఆకట్టుకుంది. నిజం చెప్పాలంటే అప్పట్లో ఆమె ఫిగర్‌కి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉండేది. తొలి చిత్రంతో హిట్ కొట్టిన కమలినీకి అవకాశాలు బాగానే వచ్చాయి. గోదావరి , స్టైల్, హ్యాపీ డేస్, పెళ్లింది కానీ, జల్సా, గమ్యం, గోపీ గోపిక గోదావరి, మా అన్నయ్య బంగారం, నాగవల్లి, గోవిందుడు అందరివాడేలే, షిరిడీ సాయి వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇందులో గోదావరి, గమ్యం చిత్రాలు నటిగా ఆమెకు మంచి పేరు తీసుకొచ్చాయి. తెలుగుతో పాటు కొన్ని తమిళ, మలయాళ చిత్రాల్లోనూ ఆమె నటించింది. మలయాళంలో మోహన్‌లాల్‌తో నటించిన చిత్రం తెలుగులో 'మన్యం పులి' పేరుతో విడుదలై ఇక్కడా విజయం సాధించింది.

ఈ బెంగాలీ బ్యూటీ దశాబ్దం నుంచి తెలుగు తెరపై కనిపించడం లేదు. అవకాశాలు రాక దూరమైందా, లేక తనే వద్దనుకుందా అన్నది తెలియక ఆమె ఫ్యాన్స్ అయోమయంలో ఉన్నారు. అయితే ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌కి ఎందుకు దూరంగా ఉందో చెప్పుకొచ్చింది. తాను ఓ సినిమాలో పోషించిన పాత్ర అనుకున్నట్లుగా రాలేదని, ఆ విషయంలో ఫీలవ్వడంతోనే తాను తెలుగు సినిమాల్లో నటించడం లేదని చెప్పుకొచ్చింది. తెలుగు దర్శక నిర్మాతలు తనను సంప్రదించినా ఈ సినిమాపై ఉన్న కోపంతోనే తాను తెలుగులో నటించనని చెప్పేసినట్లు తెలిపింది. అయితే ఆ సినిమా ఏంటి అనేది మాత్రం కమలినీ ముఖర్జీ చెప్పలేదు. తెలుగులో తాను నటించిన హీరోల గురించి కమలినీ మాట్లాడుతూ.. శర్వానంద్ చాలా సహజంగా నటిస్తాడు. సినిమాల పట్ల అంకితభావంతో ఉంటాడు. స్టార్ అని నిరూపించుకోవాల్సిన అవసరం తనకి లేదు. ఇక నాగార్జున అప్పటికీ ఇప్పటికీ చాలా హ్యాండ్సమ్‌గానే ఉన్నారు. తోటి నటులతో ఎప్పుడూ సరదాగా ఉంటారు' అని చెప్పుకొచ్చింది. మళ్లీ ఇన్నాళ్లకు కమలినీ ముఖర్జీ బయట కనిపించడంతో తెలుగులో రీఎంట్రీ ఇవ్వండంటూ నెటిజన్లు ఆమెను రిక్వెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికైనా టాలీవుడ్‌పై తన కోపాన్ని వదులుకుని మళ్లీ నటిస్తుందా.. లేదా.. అన్నది చూడాలి.

# సరికొత్త ప్రయోగం..

తెలుగు సినీ పరిశ్రమలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డి . హీరో అవుదామని ఇండస్ట్రీకి వచ్చిన ఆయన అనూహ్య పరిస్థితుల్లో దర్శకుడిగా మారి ఎన్నో వినోదాత్మక చిత్రాలు తెరకెక్కించారు. రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు, శుభలగ్నం, యమలీల, నంబర్‌వన్, టాప్ హీరో, ఘటోత్కచుడు, మావిచిగురు, వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం, దీర్ఘసుమంగళి భవా, ప్రేమకు వేళాయెరా, సర్దుకుపోదాం రండి, పెళ్లాం ఊరెళితే వంటి చిత్రాలు దర్శకుడిగా ఆయనకు మంచి పేరును తీసుకొచ్చాయి. కేవలం దర్శకుడిగానే కాకుండా హీరోగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, స్క్రీన్‌ప్లే రైటర్‌గా ఆయన తనలోని విభిన్న కోణాలను చూపించారు. ఉగాది, అభిషేకం చిత్రాల్లో హీరోగా నటించి మెప్పించారు. అయితే మారుతున్న ప్రేక్షకుల నాడిని పట్టలేకపోవడంతో కృష్ణారెడ్డి కెరీర్‌ని ప్రమాదంలో పడేసింది. 2014లో 'మయలీల 2' ఫ్లాఫ్ కావడంతో ఆయనకు అవకాశాలు ఇచ్చేవారే కరువయ్యారు. మళ్లీ తొమ్మిదేళ్లకు అంటే 2023లో 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు' అంటూ ఓ సినిమా తీసినా ప్రేక్షకులు



పట్టించుకోలేదు. అయితే ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలన్న సామెతను గుర్తుచేస్తూ ఎస్వీ కృష్ణారెడ్డి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ తో మరోసారి అదృష్టం పరీక్షించుకోబోతున్నారు. తన 43వ చిత్రం ' వేదవ్యాస్ 'ని హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. కె. అచ్చిరెడ్డి సమర్పణలో, సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్‌పై కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత్త కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమానికి దిల్ రాజు, వీవీ వినాయక్, అనిల్ రావిపూడి, మురళీ మోహన్, అలీ, సాయికుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ చిత్రం ద్వారా సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ తెలుగు తెరకు పరిచయం కాబోతోంది. విలన్ పాత్రకు మంగోలియన్ నటుడిని తీసుకోవడం మరో విశేషం. ఇటీవల సౌత్ కొరియా, మంగోలియా పర్యటనకు వెళ్లి కృష్ణారెడ్డి అక్కడి విశేషాలను వీడియోల రూపంలో షేర్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే తన ప్రాజెక్టు కోసం అక్కడి నటీనటులను ఎంపిక చేసుకున్నారు.

# సుజీత్‌కి గుడి కట్టినా తప్పులేదంట



పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ' ఓజీ ' సెప్టెంబర్ 25న విడుదల కానుంది. దర్శకుడు సుజిత్ భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ చిత్రం ముంబై అండర్‌వర్ల్డ్ నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా. మాయమైన మాబ్ బాస్ ఓజస్ గంభీర్ మళ్లీ తిరిగి వచ్చి శత్రువు ఓమి భావుని ఎదుర్కొని తన సామ్రాజ్యాన్ని సాధించేందుకు చేసే ప్రయత్నాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈ క్రిమినల్ వార్‌లో నమ్మకద్రోహాలు, మారే అలియన్సులు కీలక పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే విడుదలైన పాటలు, ముఖ్యంగా 'సువ్వి సువ్వి' సాంగ్‌లో పవన్ లుక్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదలకు సిద్ధమవుతోంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరా రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకు రానుంది. మనదేశంలో సెప్టెంబర్ 25న ఈ చిత్రం రిలీజ్ కానుండగా.. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి.

ఇటీవల 'హరిహర వీరమల్లు'తో డిజాస్టర్ మూటగట్టుకున్న పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తన సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయమని అంటున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం కథేంటంటే... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగివస్తాడు. ప్రస్తుతం చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నదే కథ. అయితే గతంలో కంటే పవర్‌ఫుల్‌గా, బెరుకు లేకుండా అన్‌స్టాపబుల్‌గా మారిన ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు అన్నదాన్ని సుజీత్ అద్భుతంగా చిత్రీకరించాడట. ఓజస్ కనిపించకుండా పోయిన పదేళ్లు ఎక్కడున్నాడు, అక్కడ ఏం చేశాడు అన్నది ప్రేక్షకులు ఊహించలేరని తెలుస్తోంది.